www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 2 మార్చి 2025

5

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ

కళ్లజోళ్లు పంపిణీ చేసిన లయన్స్ సభ్యులు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతంలో గంగలకుర్రు, సిరిపల్లి, చిందాడగరువు గ్రామాల్లో మెడ్ యునైటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడి కల్ క్యాంపులో కళ్ల సమస్య లున్న వారికి శనివారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. సర్ సివి.రామన్ డైరెక్టర్, అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాల్ రావు, జాకర్ రాజు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, అమలాపురం లయన్స్ క్లబ్ ఐ విజన్ ట్రెజరర్ లయన్ జంపన సుమన్ వర్మ ఆర్థిక సాయంతో ఉచితంగా 35 మందికి కళ్లజోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఛైర్ పర్సన్ లయన్ మల్లికార్జున స్వామి, లయన్ అరిగెల బలరామ్మూర్తి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

భీమా లేని 'బీమా'

- అమలుకు నోచుకోని చంద్రన్న బీమా
- పెండింగులో వందలాది క్లెయిమ్‌లు
- పెడచెవిన బాధిత కుటుంబాల వెతలు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు సాధారణ ప్రజానీకానికి సక్రమంగా అందడం లేదు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం అనే మాటే పక్కన పెట్టేశారు. సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఎన్నికలకు ముందు ఊదరగొట్టిన చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు అధికారంలోకి వచ్చాక ఆ హామీల అమలు మాట ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలోనే 'చంద్రన్న బీమా' పథకాన్ని అటకెక్కించారు. గత ప్రభుత్వంలో వైఎస్ఆర్ బీమా పేరుతో ఈ పథకం సక్రమంగా అమలు కాలేదనే విమర్శలు ఉన్నాయి. ఇదే తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఎన్నికల సభల్లో గత ప్రభుత్వ వైఫల్యాలను విమర్శిస్తూ చంద్రన్న బీమాను మళ్లీ అమలు చేస్తామని, రూ.5 లక్షల ఉన్న పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచి అందజేస్తామని చెప్పుకొచ్చారు. కానీ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నప్పటికీ నేటికీ చంద్రన్న బీమా పథకం అమలుపై ఎటువంటి కదలిక లేకపోవడంపై పలువురు బీమా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ పథకాన్ని ప్రభుత్వం మళ్లీ అమలు చేయబోతోందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గతేడాది జూన్ లోనే అమరావతిలో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో చెప్పారు. కానీ నేటికీ ఈ పథకంపై స్పష్టత లేకపోవడం శోచనీయం.

చంద్రన్న బీమా పథకంలో భాగంగా 18-50 ఏళ్లలోపు వారు సహజ మరణం పొందితే రూ.లక్ష, ప్రమాదవశాత్తు మరణిం చినా, శాశ్వత వైకల్యం పొందినా రూ.5 లక్షలు చొప్పున పరిహారం అందజేస్తారు. 51-70 ఏళ్ల లోపు వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.3 లక్షలు చొప్పున అందిస్తారు. ప్రమాదంలో పాక్షిక వైకల్యం పొందిన వారికి రూ.2.50 లక్షలు అందజేస్తారు. అయితే వ్యక్తి మృతి చెందిన తరువాత బాధిత కుటుంబానికి 30 రోజుల్లోగా అందాల్సి ఉంది. సహజ మరణం పొందిన వ్యక్తి వివరాలను 7 రోజులు, ప్రమాదాలకు గురైతే 15 రోజుల్లోపు సచివాలయాల్లో నమోదు చేయించాలి. బీమా సభ్యుడిగా ఉన్న వ్యక్తి చనిపోతే వెంటనే రూ.10 వేలు మట్టి ఖర్చుల కింద అందజేయాలి. మిగిలిన మొత్తాన్ని నామినీ వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు జమ చేస్తారు.

అమలెప్పుడో స్పష్టత కరువు

చంద్రన్న బీమా పథకంలో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తికి రూ.10 లక్షలు ఇస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నామని గతేడాది ఆగస్టులో అధికారులతో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పుకొచ్చారు. కానీ ఈ పథకం ఎప్పటి నుంచి అమలు చేస్తామనేది నేటికీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గతేడాది జూన్ నుంచి ఇప్పటి వరకు వందలాది క్లైములు పెండింగ్లో ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 5 వేల క్లైములు పెండింగ్లో ఉన్నట్లు సమాచారం. అయితే వీటిని ప్రభుత్వం నమోదు చేసుకోవడం లేదు. సహజ మరణం పొందినా, ప్రమాద వశాత్తు మరణించినా స్థానిక సచివాలయాల్లోనే సమాచారాన్ని సేకరిస్తు న్నారు. కానీ ఎటువంటి బీమా పరిహారం అందడం లేదు. దీనిపై జిల్లా అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదని, విధి విధానాలు రూపొందిస్తున్నామని చెప్పుకొస్తున్నారు.

ఎదురు చూపులు

జిల్లాలో 2021-22లో 1764 క్లయింలకు గానూ 1410 సెటిల్ కాగా 354 ఇంకా పరిష్కారం కాలేదు. 2022-23లో 1750 క్లయింలకు 1680 సెటిల్ కాగా 70 ఇంకా పరిష్కారం అవ్వలేదు. 2023-24 లో 1537 క్లయింలకు 1052 సెటిల్ కాగా ఇంకా 485 పరిష్కారం కావాల్సి ఉంది. మొత్తంగా 2021 నుంచి గతేడాది జూన్ వరకు 4,336 సాధారణ మరణాలు జరగగా వీటిల్లో 3,786 సెటిల్ అయ్యాయి. ఇంకా 550 పరిష్కారం అవ్వాల్సి ఉంది. అలాగే ప్రమాద వశాత్తు 715 మంది మరణించగా 356 సెటిల్ అయ్యాయి. ఇంకా 359 క్లయింలు పరిష్కారం అవ్వాల్సి ఉంది. ఇలా నెలలు తరబడి క్లైములు పరిష్కారం కాకపోవడంతో బాధిత కుటుంబాలకు నేటికీ బీమా సొమ్ములు కోసం నిరీక్షణ తప్పడం లేదు. ఉదాహరణకు కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గుడివాడకు చెందిన తోట లక్ష్మి 2023 డిసెంబర్ 23న, తొండంగి మండలం శృంగవృక్షం గ్రామానికి చెందిన సుంకర శివాజీ గతేడాది ఫిబ్రవరి 26న ప్రమాదవశాత్తు మరణించారు. వీరికి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం నేటికీ అందలేదు. అలాగే కరప మండలం గొర్రిపూడి గ్రామానికి చెందిన గుత్తుల వరలక్ష్మి గతేడాది మార్చి 10న, కిర్లంపూడి మండలం ఎస్. తిమ్మాపురం గ్రామానికి చెందిన మొగిలి దుర్గయ్య గతేడాది మార్చి 4న సహజ మరణం పొందారు. రూ.లక్ష పరిహారం నేటికీ అందలేదు. ఇలా అనేకమంది బీమా పథకంలో పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి 30 రోజుల్లోపే బీమా పరిహారం సొమ్ములు బాధిత కుటుంబాలకు అందాల్సి ఉంది. ఇంటి పెద్దను, ఆసరా అందించే వారిని కోల్పోయి కుటుంబాల పోషణ కష్టంగా మారిన పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సొమ్ము వారికి ఉపయోగపడుతుంది. ఈ నేపథ్యంలో క్లైయిములను త్వరితగతిన పరిష్కరించి పరిహారం సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న వందలాది క్లైములను తక్షణం నమోదు చేసి వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలు కోరుతున్నాయి.

క్లైయిముల పరిష్కారానికి చర్యలు

ఎవరైనా సాధారణ, ప్రమాదానికి గురైన మరణాలు జరిగితే వెంటనే సచివాలయాల్లో నమోదు అవుతున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం పరిహారాన్ని పెంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంది. త్వరలోనే పెండింగ్ క్లయింలతో పాటు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన క్లయింలు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంది. అయితే ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి విధివిధానాలు మాకు అందలేదు.

-ఎ.శ్రీనివాసరావు, డిఆర్‌డిఎ పీడీ, కాకినాడ.

రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలి

రైల్వే అధికారులతో మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా ప్రజలు చిరకాలంగా ఎదురు చూస్తున్న కోటిపల్లి, నర్సాపురం రైల్వే లైన్ పనులు వేగవంతం చేయాలని జెసి టి.నిశాంతి అధికారులను ఆదేశించా రు శనివారం స్థానిక కలెక్టరేట్ లోని జెసి ఛాంబర్ నందు రైల్వే అధికారులు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి రైల్వే లైన్ ఏర్పాటులో భూ సేకరణ నష్టపరిహారాల చెల్లింపు, నష్టపరిహారాల పెంపు పై తీసుకున్న చర్యలు నూతన అలైన్మెంట్, సమగ్ర కార్యాచరణ నివేదికలు ట్రాఫిక్ సర్వే ఎక్విప్మెంట్ ఏర్పాటు తదితర అంశాల పురో గతిపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా ఆమె మా ట్లాడుతూ రైల్వే ఇంజినీర్లు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో రైల్వే లైన్ ఏర్పాట్లు ఉత్పన్న మైన సమస్యలను పరిష్కరిం చుకుంటూ ముందుకు సాగాలని ఆమె సూచిం చారు మళ్లీ భూ సేకరణ పూర్తయిన ప్రాంతాలలో నిర్మాణ పనులను ప్రారం భించేలా చర్యలు చేప ట్టాలన్నారు ఇప్పటికే రైల్వే లైన్లో ఏర్పాటులో భాగంగా భూ సేకరణ పూర్తయిన ప్రాంతాలలోని భూమిని రైల్వే అధికారు లు స్వాధీన పరుచుకొని రైల్వే నిర్మాణ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు అయినవిల్లి అమలా పురం రూరల్ మండల గ్రామాలలో రైల్వే లైనుకు సంబంధించి భూసేకరణ పూర్తి అయిందన్నారు. రెవెన్యూ అధికారులు ఆయా ఆగ్రామాలలో భూ సేకరణ పూర్తయిన భూములను సర్వే చేసి హద్దులను సూచిస్తూ రైల్వే అధికారులకు అప్పగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. దక్షిణ మధ్య రైల్వే పరిధి లో కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ పనులలో ఉత్పన్నమైన వివిధ సమస్యలను అధికారులు సమన్వయంతో దశల వారీగా అధిగమిస్తూ రైల్వే ట్రాక్ నిర్మాణంలో ఆశించిన పురోగతిని సాధిస్తూ కోనసీమ ప్రాంత వాసుల చిరకాల వాంఛ ను నెరవేర్చాలన్నారు. ఈ రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే కాకినాడ నుంచి విజయవాడకు ప్రత్యామ్నాయ రెండో రైలు మార్గం అమలా పురం మీదుగా ఏర్పాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే శాఖ చీఫ్ ఇంజినీర్ కె.సూర్యనారాయణ, డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ ఎ.బద్దయ్య, సహాయ కార్య నిర్వాహక ఇంజినీర్ పి.అర్జున్ రావు, డిఆర్ఓ బిఎల్ఎన్.రాజకుమారి, ఆర్‌డిఒలు పి.శ్రీకర్, కె.మాధవి, ఉప తహశీల్దార్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు పెన్నులు, స్టడీ మెటీరియల్ పంపిణీ

అందజేస్తున్న మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టెన్త్ విద్యార్థులకు పెన్నులు, స్టడీ మెటీరియల్ మంత్రి వాసంశెట్టి సుభాష్ శనివారం అందజేశారు. టెన్త్ పరీక్షల పట్ల వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి విద్యార్థుల విజయం కోరుతూ సంకల్ప్ - 2025 పేరుతో 'సత్యం వాసంశెట్టి ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మోటివేషన్ సమావేశంలో సుభాష్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులు కావాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ చదువుకోలేని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పలు సేవా కార్యక్రమాలు అందిస్తున్న ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యంను మంత్రి అభినందించారు. ఇప్పటికే 18 మంది పేద విద్యార్థులను దత్తత తీసుకుని ఉన్నత చదువులు చదివిస్తున్నారని అనంతరం విద్యార్థుల విజయం కోరుతూ అయినవిల్లి వినాయకుడి గుడిలో పూజలు చేసిన పెన్నులు, స్టడీ మెటీరియల్ ను, మంత్రి సుభాష్, ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం, విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ రామ్ లక్ష్మణ్ మూర్తి, ఎంఇఒలు తాడి వీర రాఘవరెడ్డి, వాసంశెట్టి నాగేశ్వరి, నాయుడు మాస్టర్, రాంబాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హుండీలను లెక్కించిన అధికారులు

కోటిపల్లి సోమేశ్వరస్వామి ఆదాయం రూ.11.17 లక్షలు

ప్రజాశక్తి - కె.గంగవరం

కోటిపల్లి శ్రీ చాయ సోమేశ్వర స్వామికి మహాశివరాత్రి సందర్భంగా రూ.11,17,350 ఆదాయం లభించినట్లు ఆలయ ఇఒ జొన్నాడ భీమశంకరం తెలిపారు. స్వామివారి హుండీలను శనివారం లెక్కించారు. గత ఏడాది కన్నా ఈ సంవత్సరం రూ. 44 వేలు అదనంగా ఆదాయం లభించిందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ రాంప్రసాద్, గ్రామ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మందేశ్వరస్వామి ఆదాయం రూ.1.18 లక్షలు

కొత్తపేట: మందపల్లిలో ఉన్నమందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం స్వామివారికి తైలాభిషేకములు ద్వారా రూ.99,040, అన్న ప్రసాదం విరాళాలుగా రూ.19,6,95 మొత్తం వెరసి రూ.1,18, 735 ఆదాయం వచ్చిందని ఉప కమిషనర్, ఇఒనల్లం సూర్య చక్రధర రావు తెలిపారు.

కార్టూ'నిజం'



ఇంటర్ పరీక్షలు ప్రారంభం

కొత్తూరు జూనియర్ కళాశాల వద్ద పరీక్షకు హాజరైన విద్యార్థులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో శనివారం నుంచి ఇంటర్ పరీ క్షలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పరీక్షకు హాజర య్యారు. పరీ క్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. **అమలాపురం:** జిల్లావ్యాప్తంగా శనివారము నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు 13,991 మంది హాజరు కావలసి ఉండగా 13230 మంది హాజరయ్యారు. 761మంది పరీక్షకు హాజరు కాలేదు. జిల్లా వ్యాప్తంగా వీరికి 40 కేంద్రాలలను అధికారులు పరీక్షలు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బంది వైద్య శిబిరాలు నిర్వహించారు. పరీక్షలు ముగిసేవరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఉన్నతాధికారులు ఇప్పటికే ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా తొలి రోజు పరీక్షలు ముగిశాయి. **ఆలమూరు:** మండలంలోని కొత్తూరు సెంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రశాంత వాతావరణంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు శనివారం ప్రారంభమయ్యాయి. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాల విద్యార్థులతో పాటు కపిలేశ్వరపురం మండలంలోని అంగరకు చెందిన శ్రీసిద్ధార్థ జూనియర్ కళాశాల, చెముడులంకకు చెందిన ఈశ్వరీ విద్యాలయం, ఆలమూరులోని ఖండ్రిగకు చెందిన బొబ్బా జయశ్రీ బాలికోన్నత (ప్లస్ టూ) పాఠశాలకు చెందిన మొత్తం 392 మంది విద్యార్థులు ఉన్నారు. అందులో తొలిరోజు 20 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈపరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్, ప్రిన్సిపల్ ఎన్.సురేష్‌రెడ్డి పరీక్షలకు అబ్జర్వర్‌గా విధులు నిర్వహించారు. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయని, అందులో 328 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని ప్రిన్సిపల్ సురేష్‌రెడ్డి తెలిపారు. ఈపరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఎం.అశోక్ నేతృత్వంలోని పోలీసులు, మహిళ సంరక్షణ కార్యదర్శులు బందోబస్తు నిర్వహించారు. **ముమ్మిడివరం:** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముమ్మిడివరం లో శనివారం ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన పరీక్షలలో భాగంగా తెలుగు-1 పరీక్షకు మండలంలోని డా.మోకా గణపతి రావు ప్రభుత్వ జూనియర్ కళాశాల, తార జూనియర్ కళాశాల మరియు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలకు చెందిన మొత్తం 812 మంది పరీక్షలు రాయవలసి ఉండగా 750 మంది పరీక్షకు హాజరయ్యారు. 61 మంది గైర్హాజరయ్యారు. డాక్టర్ ఎంజిఆర్ కళాశాలలో 146 మందికి 137 మంది హాజరు కాగా 09 మంది, తార కళాశాలలో 253 మందికి 240 మంది హాజరు కాగా 13 మంది, గురుకుల పాఠశాలలో 267 మందికి గాను 250 మంది హాజరు కాగా 17 మంది గైర్హాజరయ్యారు అలాగే ఒకేషనల్ పరీక్ష జనరల్ ఫౌండేషన్ కోర్స్ కు 145 మందికి 123 మంది హాజరు కాగా 22 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతున్నాయని, ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించడం లేదన్నారు. పరీక్షలకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చినట్లు కాస్టోడియన్ అధికారి విజయ్ కుమార్ తెలిపారు. **మామిడికుదురు:** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రారంభమైనాయి మామిడికుదురులో రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో 226 మందికి 205 పరీక్షలకు హాజరు కాగా 21 మంది గైరాజరయ్యారు. హైస్కూల్లో ఏర్పాటు చేసిన కేంద్రంలో 203మంది పరీక్షలు రాయవలసి ఉండగా 194 మంది హాజరైనారు. ఈ కేంద్రంలో 9 మంది విద్యార్థులు గైరాజరయ్యారని అధికారులు తెలిపారు పరీక్షలు ప్రశాంత వాతావ రణంలో జరిగేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు

మామిడికుదురులో పరీక్ష కేంద్రం వద్ద ఇంటర్ విద్యార్థులు

నివాళులు అర్పిస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

వర్గీకరణ పోరులో అమర వీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి - కొత్తపేట

మాదిగ వర్గీకరణ పోరులో అసువులు బాసిన అమరవీరులకు ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కముజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద శనివారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా మాదిగ వర్గీకరణ కోసం వారి చేసిన పోరాటం మరువలేనిదని ఈరోజు వర్గీకరణ దిశగా అడుగులు ముందుకు పడటానికి వారి పోరాట ఫలితమేనని అన్నారు. కార్యక్రమంలో తొత్తరమూడి శ్రీను, ఉందుర్తి మోహన్ రావు, ఉండ్రాజ వరపు చిన్న, కముజు నాగు, సిర్రా నాగేశ్వరరావు, సిద్దుల కృపానందం, నవుండ్రి ధనరాజు ఉందుర్తి నాగేశ్వరరావు, తొత్తరమూడి వెర్రిబాబు, కముజు ప్రవీణ్ కముజు ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న అమలాపురం డిఎస్‌పి

ప్రజాశక్తి - యంత్రాంగం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాలో ప్రభుత్వ పాఠశా లల్లో బాలికలకు, మహిళలకు అవగాహన కల్పించారు. **అమలాపురం రూరల్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్ లో డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్ మహిళల భద్రత, మహిళలు సాధికారత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళల మీద జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. వాటి నుంచి ఏ విధంగా జాగ్రత్త పడాలో పలు సూచ నలు చేసి వాటిని అధిగమించే భాగంలో డైల్ 112, డైల్ 1930, ఉమెన్ హెల్ప్ డెస్క్ వంటి సేవల ద్వారా పోలీసులు మహిళలకు కల్పిస్తున్న భద్రత గురించిన విషయాలపై మహిళలకు అవగాహనా సదస్సును నిర్వహించారు. సమావేశంలో అమలాపురం రూరల్ సిఐ డి.ప్రశాంత్ కుమార్, తాలూకా ఎస్ఐ వై.శేఖర్ బాబు, ఉప్పలగుప్తం ఎస్ఐ సిహెచ్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.సుబ్బలక్ష్మి, బి.అన్నపూర్ణ, పి విజయలతలు పేర్కొన్నారు. మండల పరిధిలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పలుచోట్ల అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు మొగలికుదురు హైస్కూల్లో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మామిడి కుదురు హైస్కూల్లో సేవ్ గర్ల్ అంశముపై అవగాహన కల్పించి ఆటల పోటీలు నిర్వహించారు. గెద్దాడలో కిశోర బాలికలచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమాలలో అంగనవాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రావులపాలెం:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండలకేంద్రం రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం అంగన్‌వాడీ సూపర్ వైజర్లు నాగసత్యవేణి, హిమశ్రీ, ఫాతిమా బేగం ఆధ్వర్యంలో హెచ్‌ఎం పి.సువర్ణ కుమారి అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిడిపిఒ ఎ.గజలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళాదినోత్సవం సందర్భంగా ఈ నెల 1 నుండి 7వ తేదీవరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలనే ఆదేశాలు మేరకు పాఠశాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

మామిడికుదురులో అవగాహనా ర్యాలీ

రావులపాలెం బాలికల ఉన్నత పాఠశాల్లో మహిళా దినోత్సవం

ముగిసిన జాతీయ వాలీబాల్ పోటీలు

పోటీల్లో తలపడుతున్న మహిళా జట్లు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

మహాశివరాత్రి సందర్భంగా గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన ఎఎస్ఆర్(అరిగెల శ్రీరంగయ్య) మెమోరియల్ జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ శనివారం రాత్రితో అట్టహాసంగా ముగిశాయి. ఈ వాలీబాల్ పోటీలు జడ్‌పిటిసి మాజీ సభ్యుడు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టోర్నమెంట్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ ఆయన సతీమణి అరిగెల శ్రీరంగయ్య (ఎఎస్ఆర్) కుమార్తె ఎంపిటిసి సభ్యురాలు దేశం శెట్టి నాగరత్నకుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు ఆరాధ్యుడైన ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు ఖేల్ రత్న అవార్డు గ్రహీత సాయి సాత్విక్ తండ్రి రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్‌కు ఈ టోర్నమెంట్‌ను అంకితం చేశారు. ఈ పోటీలు వీక్షించేందుకు రాజకీయ ప్రముఖులు, మహిళలు క్రీడాభిమానులు తరలివచ్చారు. ఈ వాలీబాల్ పోటీల్లో కస్టమ్స్ (ముంబై), ఇన్‌కం టాక్స్ (అహ్మదాబాద్, గుజరాత్), ఎన్‌సిఒ (త్రివేండ్రం కేరళ), ఈస్టర్న్ రైల్వే(పశ్చిమబెంగాల్), ఇండియన్ బ్యాంక్ (చెన్నై), ఐసిఎఫ్ (తమిళనాడు) జట్లతోపాటు ఉమెన్ వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ ను నిర్వహించి విజయవంతం చేసిన టోర్నమెంట్ అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీ నారాయణ నిర్వాహకులను పలువురు అభినందిం చారు. అలాగే టోర్నమెంట్ విజయవంతవానికి కృషి చేసిన టోర్నమెంట్ గౌరవ అధ్యక్షులు ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, టోర్నమెంట్ ప్రధాన కార్యదర్శి అరిగెల నరేష్, ముఖ్య సలహాదారు టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఉపాధ్యక్షులు మద్దింశెట్టి సురేష్, సలాది నాగరాజు, సంయుక్త కార్యదర్శులు గుత్తుల శ్రీనివాస్, గుత్తాల సుభాష్ చంద్రరావు, కోశాధికారి గనిశెట్టి తాతాజీ, సాంకేతిక సలహాదారు ఉండ్రు సుబ్బారావు(రాజబాబు), కార్యనిర్వాహక కార్యదర్శి, పీడీ గొలకోటి ఫణీంద్ర కుమార్ కార్యవర్గ సభ్యుల కృషిని ప్రశంసించారు.

ప్రజాదర్బార్‌లో 51 అర్జీల స్వీకరణ

అర్జీలు స్వీకరిస్తున్న ఎంఎల్‌ఎ సత్యానందరావు

ప్రజాశక్తి - కొత్తపేట

మండలం వాడపాలెం కార్యాలయం వద్ద స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ప్రజాదర్బార్ శనివారం నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి 51 అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ సత్యానందరావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.

పరామర్శిస్తున్న పిల్లి సూర్య ప్రకాష్

మాజీ సర్పంచ్ మృతికి పిల్లి సూర్య ప్రకాష్ సంతాపం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఉట్రుమిల్లి గ్రామ మాజీ సర్పంచ్ చొల్లంగి రాముడు ఇటీవల మృతి చెందారు. మృతుడు మాజీ సర్పంచ్ చొల్లంగి రాముడు కుమారులు శ్రీనివాస్, త్రిమూర్తులు, రామకృష్ణ, కుటుంబ సభ్యులను రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ శనివారం పరామర్శించారు. మాజీ సర్పంచ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ సర్పంచ్ మృతికి పిల్లి సూర్యప్రకాష్ సంతాపం తెలిపారు. ఆయన వెంట తాలూకా శెట్టిబలిజ సంఘ అధ్యక్షులు నరాల ఏడుకొండలు, శెట్టిబలిజ సంఘం నాయకులు కట్ట సూర్య నారాయణ, సూరంపూడి పుల్లయ్య, తాళ్లపాలెం సర్పంచ్ కట్ట గోవిందు, కందుల పాలెం సర్పంచ్ పెంకె వీర రాఘవులు , వల్లు శివ గుత్తుల నాగబాబు, దోనుమూడి శ్రీను, సూరంపూడి అప్పారావు తదితరులు ఉన్నారు.

ఆశ..నిరాశ...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కూటమి ప్రభుత్వం తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లో జిల్లాకు మొండి చేయి చూపించింది. ఈ బడ్జెట్‌పై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలు పూర్తిగా ఆవిరయ్యాయి. ఉభయ గోదావరి జిల్లాలో కూటమి అభ్యర్థులకు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బ్రహ్మరథం పట్టిన విషయం విధితమే. అయితే ప్రజా ప్రతినిధుల్లో కొరవడిన చిత్తశుద్ధికి తాజా బడ్జెట్ సాక్షింగా నిలిచింది. పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధికి ప్రోత్సాహం కల్పిస్తామంటూ ఇచ్చిన హామీలు ఆచరణలో అమలుకు నోచుకోలేదు. దీంతో ఉపాధి అందని ద్రాక్షలా మారనుందనే వాస్తవం తేటతెల్లమ వటంతో నిరుద్యోగుల ఆశలు ఆవిరయ్యాయి. మరోవైపు వ్యవసాయ ఆధారిత ఉమ్మడి గోదావరి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు కనీస ప్రాధాన్యత కల్పించలేదు. దీంతో రైతుల్లో నిరాశ వ్యక్తం అవుతోంది. కోనసీమలో కొబ్బరి ఆధారిత పరిశ్రమలు, సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం పుష్కరాలకు సమయాత్తమవుతున్న ఈ తరుణంలో తాజా బడ్జెట్ నిరాశ పరిచింది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలకు పూర్తి స్థాయి నిధులు కేటాయించలేదని విశ్లేషకులు సైతం తేల్చి చెప్పటంతో ప్రజలలో ఆందోళన వ్యక్తమవుతోంది. టిడిపి అధినేత చంద్రబాబు ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ఎంఎల్‌సి ఎన్నికలు అపహాస్యం

కూటమి పాలనలో ఎంఎల్‌సి ఎన్నికలు అపహాస్యపాలయ్యాయని ఓటర్లు మండిపడుతున్నారు. పాలనా యంత్రాంగం అధికార పార్టీకి కొమ్ముకాయటమే ఈ దుస్థితికి కారణమని సుస్పష్టం. గత నెలాఖరును ఎంఎల్‌సి ఎన్నికలు నిర్వహించిన విషయం విధితమే. ఈ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి అధికార యంత్రాంగం తీరు పలు విమర్శలకు దారి తీసింది. ఎన్నికల కోడ్‌ను సైతం పక్కన పెట్టి అధికార పార్టీ నేతలు యథేచ్ఛగా ఆర్భాట ప్రచారానికి తెరలేపారు. ఎన్నికల మూడు రోజుల ముందు మరో అడుగులు ముందుకేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారు. మండలాల వారీగా ఓటుకు రూ.3 వేలు చొప్పున నగదు పంపిణీ చేసిన ఘటన యావత్ రాష్ట్ర ప్రజానీకాన్ని నివ్వెర పరిచింది. ఈ నగదు పంపిణీ కార్యక్రమానికి సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యం వహిస్తున్న పిఠాపురం నియోజక వర్గం వేదిక కావటం ఈ ఎన్నిక వెనుక పాలకుల దుర్నీతిని అద్దం పట్టింది. అయితే ఈ ఘటనలపై ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది. ఈ ఎన్నికలలో టిడిపి, పిడిఎఫ్ మధ్యనే పోటీ నెలకొన్న విషయం విధితమే. ఓటర్ల తీర్పు తెలుసుకోవాలంటే మరి కొద్ది రోజులు వేచిచూడాల్సి ఉంది.

పరీక్షల గంట .....మ్రోగెనంట

విద్యార్థులకు పరీక్షల గంట మోగింది. గత వారంలో ప్రాక్టికల్స్ పరీక్షలు పూర్తి చేసిన ఇంటర్మీడియట్ విద్యార్థులు తాజాగా థియరీ పరీక్షలతో కుస్తీ పడుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఎగ్జామ్స్ సెంటర్లలో పరీక్షల సందడి వాతావరనం నెలకొంది. పలు కేంద్రాలల్లో అరకొర వసతులు ఏర్పాటు చేయటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. గత రెండేళ్లుగా ఇంటర్మీడియట్ ఫలితాలలో జిల్లా వెనుకంజ వేస్తున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలతో ఇంటర్మీడియట్ బోర్డు అమలు చేసిన 'సంకల్ప్' కార్యక్రమం ఏ మేరకు ఫలితాలను ఇస్తుందో వేచి చూడాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. 10వ తరగతి పరీక్షలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కసరత్తు చేస్తున్నారు. పది, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆందోళన కల్గిస్తున్న మద్యం పాలసీ

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం పాలసీలో వైఫల్యాలను ఎండగట్టిన కూటమి ప్రభుత్వం ఆచరణలో పూర్తి భిన్నమైన విధానాలను అమలు చేస్తోందనే అభిప్రాయం ప్రజలలో వ్యక్తమవుతోంది. పారదర్శకత పేరుతో జిల్లాల వారీగా లాటరీ పద్ధతిన షాపులు కేటాయించిన విషయం విధితమే. అధిక ధరలకు విక్రయించినా, బెల్టు షాపులు నిర్వహించినా లైసెన్సులు రద్దు చేస్తామంటూ చేసిన హెచ్చరికలు నీటి మీద రాతలుగా మారాయి. గడిచిన 3 నెలల్లో మద్యం షాపులకు రెట్టింపు సంఖ్యలో బెల్టు షాపులకు నిర్వహకులు తెరలేపారు. ఇది చాలదన్నట్లు తాజాగా అనధికార పర్మిట్ రూమ్‌లను ఏర్పాటు చేసి మందుబాబులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. అధికార యంత్రాంగం ఇప్పటికైనా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టకపోతే మద్యం పాలసీలో అబాసుపాలు కాక తప్పదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

నేరాలు ఘోరాలు

నకిలీ మద్యం కేసులో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

విదేశాలకు చెందిన మద్యం పేరుతో నకిలీ మద్యాన్ని విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం త్రీటౌన్ సిఐ కెవిఎస్.సత్యనారాయణ మీడియా సమావేశంలో వివరించారు. కాకినాడ సాంబమూర్తి నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ సలీం బాషా, కాకినాడ బ్యాంక్ పేటకు చెందిన శీలం రామకృష్ణ గత 3 నెలల నుంచి డబ్బు సులువుగా సంపాదించాలనే ఉద్దేశంతో హైదరాబాద్ నుంచి ఖాళీ విదేశీ మద్యం బాటిళ్లను సేకరించి కాకినాడలో లభించే ఇండియన్ మేడ్ విస్కీ లిక్కర్ బాటిళ్లను కొని ఒక పరికరంతో ఖాళీ సీసాలోకి మందును నింపి విదేశీ బాటిళ్ళంటూ ఎక్కువ నగదుకు అమ్మేవారన్నారు. ఈ వ్యవహారంపై నిఘా ఉంచగా శుక్రవారం బ్యాంకు పేటలో వారిద్దరినీ అరెస్ట్ చేసినట్లు తెపారు. కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. సమావేశంలో త్రీ టౌన్ ఎస్ఐ కె.విజయ్‌కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కోటనందూరు

మండలంలోని అల్లిపూడి గ్రామానికి చెందిన వమ్ముల సింహాచలంకు చెందిన తాటాకు ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అయింది. తుని అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షలు విలువైన సామాగ్రి మంటల్లో కాలిపోయిందని బాధితురాలు సింహాచలం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక టిడిపి నాయకులు ఎం.లోవరాజు, బాబ్జి, నెమ్మది సత్యనారాయణ, సిటిమూరు జమీలు, అంకమరెడ్డి బుల్లిబాబు, శ్రీనివాస్ బాధితరాలిని పరామర్శించారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని సోమవారం జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి వాల్వో బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ఐ సతీష్ తెలిపారు. సోమవారం గ్రామానికి చెందిన సంకు నూకరాజు(47) ఆటోలో నీటిని తరలిస్తూ యర్రవరం నుంచి సోమవారం వస్తుండగా రాజమహేంద్రవరం నుంచి వైజాగ్ వైపు వెళుతున్న వాల్వో బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నూకరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మద్యం సీసాల ధ్వంసం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సర్కిల్ పరిధిలో 322 కేసుల్లో పట్టుబడ్డ అక్రమ మద్యం సీసాలను డిఎస్‌పి టిఎస్‌కె.ప్రసాద్, ఎక్సైజ్ ఎఇఎస్ అమర్ బాబుల సమక్షంలో శనివారం ధ్వంసం చేశారు. 3607 మద్యం సీసాలను, 776 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ప్రసాద్ మాట్లాడుతూ అక్రమ మద్యాన్ని పూర్తిగా అరికట్టే చర్యలను తీవ్రతరం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం.మోహన్‌కుమార్, ఎస్ఐ జ్వాలా సాగర్, ఎక్సైజ్ సిఐ చిరంజీవి, సిబ్బంది, పాల్గొన్నారు.

గోతులు తవ్విన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

మండలంలోని జనుపల్లి జిఎంసి బాలయోగి స్టేడియంలో గోల్డ్ హంట్ అనే పేరుతో గోతులు తవ్విన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వై.శేఖర్‌బాబు తెలిపారు. గత నెల 28న మందపాటి ఆదిత్య అనే వ్యక్తి తన ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ కోసం గోల్డ్ హంట్ అనే టాస్క్ పెట్టాడు. ఆ టాస్క్‌లో భాగంగా స్టేడియంలో బంగారం దాచిపెట్టినట్లు తెలిపాడు. ఆ బంగారాన్ని కనుగొన్న వారికి ఫస్ట్ ప్రైజ్ బంగారం, సెకండ్ ప్రైజ్ వెండి, థర్డ్ ప్రైజ్ ఇయర్ బడ్స్ బహుమతి లభించునని చెప్పాడు. దీంతో కొంతమంది వ్యక్తులు అనధికారకంగా స్టేడియంలోనికి ప్రవేశించి పుల్లలు, చేతులతో గోతులు పెట్టారు. ఈ ఘటనపై స్టేడియం అధికారుల ఫిర్యాదు మేరకు మందపాటి ఆదిత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గోపాలపురం

నిరుద్యోగ యువతకు ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కంప్యూటర్ కోర్స్‌లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు స్కిల్ హబ్ కో ఆర్డినేటర్ ఎన్.సత్య శ్రీనివాస్ శనివారం తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో గోపాలపురం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న స్కిల్ హబ్‌లో కంప్యూటర్ కోర్సులో రెండు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ చదువుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాల కోసం 8499943366 నెంబర్‌లో సంప్రదించా లన్నారు.

తడి, పొడి చెత్తల సేకరణపై అవగాహన

ప్రజాశక్తి -దేవరపల్లి

మండలంలోని దేవరపల్లిలో శనివారం జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శాంతమణి పర్యటించారు. తొలుత పారిశుధ్య కార్మికులకు తడి పొడి చెత్త సేకరణపై సూచనలు చేశారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తడి పొడి చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి వై.అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

దళితులను మోసగించిన ప్రభుత్వం

ప్రజాశక్తి - నిడదవోలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జనాభా ప్రాతిపదికన ఎస్‌సిలకు రూ.35 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా రూ.20 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, ఇది దళితులను మోసం చేయడమే అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు విమర్శించారు. దళితులకు నామమాత్రపు కేటాయింపులు చేయడమే కాక గత ప్రభుత్వం రద్దు చేసిన సంక్షేమ పథకాల పునరుద్ధరణ ప్రస్తావన లేదని, ఇది అన్యాయం అన్నారు. బడ్జెట్‌లో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు, అంబేద్కర్ స్టడీ సర్కిల్ భూమి కొనుగోలు పథకం కులాంతర వివాహ ప్రోత్సాహం విదేశీ విద్య వంటి పథకాలు ఉసేలేదన్నారు. దళితులకు ఎన్నికల్లో హామీల్లో భాగంగా అన్ని రకాల వృత్తులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చారని, బడ్జెట్లో మాత్రం ఈ అంశం ఏమాత్రం లేదని గుర్తు చేశారు. బడ్జెట్లో ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయడం అభ్యంతరకరమని, దీన్ని వ్యతిరేకించారు.

నిరసన తెలుపుతున్న మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు

హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - రాజోలు

తాటిపాక గ్రామంలో హత్యకు గురైన గుమ్మడి కుమార్ స్వామి కుటుంబానికి న్యాయం చేయాలని, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు,సంఘ పెద్దలు శనివారం రాజోలు పోలీస్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. రాజోలు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై బైఠాయించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ముట్టడించి హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు హత్య జరిగి నెలరోజుల పైబడిన ఇంతవరకు నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈకార్యక్రమంలో మృతుని తల్లిదండ్రులు గుమ్మడి నాగరాజు, బుజ్జి, స్థానిక పెద్దలు సారిక ఆంజనేయులు, సారిక వెంకట శ్రీనివాస్, అంతర్వేది పుల్లయ్య, వాకలపూడి రాము తదితరులు పాల్గొన్నారు.

సిఐ హామీతో ఆందోళన విరమణ

గుమ్మడి కుమార్ స్వామి కేసు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామని సిఐ నరేష్ కుమార్ ఆందోళన కారులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు

మాజీ ఎంపిటిసి సభ్యుడు వీర్రాజు మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని నేలటూరు గ్రామానికి చెందిన చేనేత నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యుడు చల్లా వీర్రాజు శనివారం మృతి చెందారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో రాజమహేంద్రవరంలో చికిత్స పొందుతూ మరణించారు. గత 1998లో నేలటూరు ఎంపిటిసి సభ్యుడుగా ఎంపికయ్యారు. ప్రస్తుతం వైసిపి చేనేత విభాగం నాయకులుగా ఉన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చేనేత సంక్షేమం కోసం విశేష కృషి చేసిన వీర్రాజు మృతి పట్ల ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, జడ్‌పిటిసి పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు, జడ్‌పిటిసి మాజీ సభ్యుడు చంద్రు చిట్టిబాబు, వైసిపి నాయకులు పుట్టా కిట్ట బాబు, సలాది వీరబాబు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

గిరిజాకుమారిని సత్కరిస్తున్న చిన్నవరాజు, రామచంద్రరావు తదితరులు

వైసిపి బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

వైసిపి బలోపేతానికి పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు వంగా గిరిజ కుమారి కృషి చేయాలని సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్న వరాజు కోరారు. వైసిపి మహిళా జిల్లా అధ్యక్షురాలుగా నియమితులైన సన్నవిల్లి-నంగవరం ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారిని శనివారం సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు చిన్నవరాజు, మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, నాయకులు సన్నవిల్లిలోని ఆమె నివాసంలో దుశ్శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో నాయకులు కామిశెట్టి ప్రభాకరరావు, పోలుమాటి రామకష్ణ తదితరులు ఉన్నారు.

గోడిలంక విద్యార్థులకు ఓపెన్ హౌస్

ప్రజాశక్తి - అల్లవరం

మహిళ దినో త్సవ వారోత్సవాలలో భాగంగా అల్లవరం ఎస్ఐ హరీష్ కుమార్ శనివారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. గోడిలంక ఉన్నత పాఠశాల విద్యార్థినులకు అల్లవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ పథ్వీ వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొనే సమస్యలు, శానిటేషన్, పరిశుభ్రత, అనారోగ్యానికి గురయ్యే కారణాలు వంటి అంశాలను డాక్టర్ పథ్వీ అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. మహిళల పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినా ఇబ్బందులకు గురిచేసిన ధైర్యంగా ఫిర్యాదు చేయాలని ఎస్ఐ హరీష్ కుమార్ విద్యార్థినులను కోరారు. ఓపెన్ హౌస్ లో భాగంగా పోలీస్ స్టేషన్ లోని లాకప్, వైర్లెస్ సెట్ పనితీరు, కౌన్సిలింగ్ రూమ్, రెస్ట్ రూమ్‌లను పోలీస్ వ్యవస్థ పనితీరును విద్యార్థినులకు ఎస్ ఐ వివరించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

ప్రజాశక్తి-చాగల్లు

గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని చాగల్లు ఇఒపిఆర్‌డి ఎన్.శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు శనివారం ఉదయం ఐదున్నర గంటల నుంచి స్థానిక క్లాప్ నేత్రాల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. గ్రామస్తులు తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా చెత్తకుండీలో వేయాలని సూచించారు. అనంతరం బిన్, బ్యాగ్ వ్యవస్థ గురించి స్థానిక మహిళలకు వివరించారు. దీనిలో భాగంగానే బ్రాహ్మణగూడెం, కలవలపల్లి చిక్కాల గ్రామాల్లో చెత్త సేకరణ పనులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

53 మంది విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారామ పిహెచ్‌సి పరిధిలో గల హసనబాద, ఆదివరపుపేట, అంబేద్కర్ గురుకుల పాఠశాల లో గల 53 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండపేట కంటి వైద్యులు ఎస్‌వివి.సత్య నారాయణ.ద్రాక్షారామ ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ నార్ని గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసు, రమణ, నాగవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దృష్టిలోపం సవరించేందుకు కళ్లజోళ్లు ఉపయోగపడతాయని ఈ సందర్భంగా వైద్యులు తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న దళిత ప్రజా సంఘాల నాయకులు

డిఎస్‌పికి దళిత సంఘాల జెఎసి వినతి

ప్రజాశక్తి - అమలాపురం

సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా దళిత సంఘాల జెఎసి శనివారం అమలాపురం డిఎస్‌పి టిఎస్ఆర్‌కె.ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల జెఎసి నాయకులు బొంతు రమణ మాట్లాడుతూ గల్ఫ్‌దేశం కువైట్‌లో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన యువకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని, మాలలను దూషిస్తూ టిక్ టాక్, వాట్సాప్, సామాజిక మధ్యమాల్లో పోస్టులు పెడుతూ కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడ్తున్నారన్నారు. ఈ అనుచిత టిక్ టాక్, సోషల్ మీడియా లో పెట్టిన పోస్టులుకు స్పందించిన దళితుల పై ఆర్థిక బలంతోను, రాజకీయ బలంతో, రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ అండదండలతో అక్రమ కేసులు బనాయించి, ఫోన్ లో గల్ఫ్ దేశం లో వున్నవారిని ఇక్కడ ఉన్నవారి తల్లిదండ్రులను బెదిరిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా కులం పేరు తో దుషిస్తూ కుట్ర పూరితంగా జాతుల మధ్య కక్షలను కలుగ జేసే వీడియోలను ప్రచారం చేస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అంబేద్కర్‌పై టిక్ టాక్ ద్వారా సోషల్ మీడియాలో అసభ్యకరమైన పదజాలంతో దూషించడం హేయమైన చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా కులాలు, మతాలు మధ్య వైరం సష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీ నిపై చర్యలు తీసుకోలేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మాలమహానాడు నాయకులు జల్లి శ్రీనివాస రావు, గిడ్ల వెంకటేశ్వరరావు, జక్కల అరుణ కుమార్, నక్కా సంపత్, చీకురుమెల్లి కిరణ్ కుమార్, శెట్టిబత్తుల తులసి రావు, గెల్లా రాజేంద్ర, మాగాపు రవి కుమార్, గిడ్ల శ్యాం, కోట హనుమంతురావు, సాపే రమేష్, బూసి రాంబాబు, మెండు డేవిడ్ అంబేద్కర్, గెడ్డం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నదీ కోత నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

నదీ కోత నివారణ కు రివిట్మెంట్, గోయన్లు నిర్మించి రక్షణ చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైనతేయ నదీ తీరాన పాశర్లపూడి లో నదీ కోతకు గురవుతున్న ప్రాంతాన్ని శనివారం ఆయన పరిశీలించారు నదీ కోతతో తీవ్రంగా నష్టపోతున్నామని చిన్న సన్న కారు రైతులు ఆయనకు విన్నవించారు. పాలకులు వస్తున్నారే తప్ప నదీ గర్భంలో కలిసిపోతున్న తమ భూముల రక్షణకు ఏ విధమైన చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఉప్పే శీను, పాలూరి అప్పారావు, చవటపల్లి బుల్లబులు, మోకా రాంబాబులు ఆయనకు విన్నవించారు కోతకు గురై నదీ గర్భంలో కలిసిపోవడం వల్ల చిన్న, సన్న కారు రైతులు ఉపాధి కోల్పోయి నష్టపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు ఆయన వెంట సిపిఐ నేత దేవ రాజేంద్రప్రసాద్ తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని రద్దుకు బిజెపి ప్రభుత్వం కుట్ర

అంబాజీపేట: దేశం గర్వించే రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి చేసేందుకు కుట్ర చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. అంబాజీపేట జయంతి నగర్ లో శనివారం నేలపూడి సూరన్న 30 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె.సత్తిబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో కె.రామకృష్ణ మాట్లాడారు. సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల డేగా ప్రభాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల తాటిపాక మధు, మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

చింతలూరు 'నూకాంబిక' ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబిక అమ్మవారి ఉత్సవాలను శనివారం ఆలయ ఇఒ వీర్రాజు చౌదరి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతియేటా కొత్త అమావాస్య వచ్చే నెల రోజుల ముందు అమ్మవారిని బుట్ట గరగ రూపంలో అలంకరణ చేయడం ఆచారంగా వస్తోందన్నారు. ఇందులో భాగంగా వేద పండింతుల మంత్రోచ్ఛరణల మధ్య అమ్మవారి బుట్ట గరగకు ఆలయ ఆశాధులు నెత్తిన ధరించి గ్రామోత్సవాలకు అంకురార్పణ చేశామన్నారు. మార్చి 12 వరకూ మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇదే నెల 13 నుంచి పక్షం రోజుల పాటు ప్రతి రోజు రాత్రి మన్యం నుంచి తీసుకువచ్చిన మోదుగుపూలతో తయారు చేసిన గరగతో కొత్తపూలు, పాతపూలు జాతర ఉత్సవాలను నిర్వహించనున్నామన్నారు. మార్చి 28న పెద్ద జాగరణ, 29న తీర్థం, 30న ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ధర్మాదాయ, దేవదాయశాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ వైట్ల శేషుబాబు, పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలాజీ స్వామి ఆదాయం రూ.2.32 లక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానమునకు వివిధ విభాగాల ద్వారా శనివారం రూ.2,32,192 ఆదాయం సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు ఇందులో శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.2,002, నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.69,883 ఆదాయం సమకూరిందన్నారు. 4,500 మంది యాత్రికులు స్వామి వారిని దర్శనం చేసుకోగా 2200 మంది యాత్రికులు అన్న ప్రసాదం స్వీకరించారన్నారు.

హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్‌గా విజయశాంతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఎపి హైకోర్టులో రాయలసీమ యూనివర్శిటీ స్టాండింగ్ కౌన్సిల్‌గా అంకంపాలెం గ్రామానికి చెందిన న్యాయవాది కరుటూరి విజయశాంతిని శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. మండలంలోని అంకంపాలెంకు చెందిన రఘునాథ్ చౌదరి భార్య నిమ్మగడ్డ విజయశాంతి హైకోర్టు అడ్వేకేట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె రాయలసీమ యూనివర్శిటీ స్టాండింగ్ కౌన్సిల్ గా హైకోర్టులో నియమితులయ్యారు. అందుకు సహకరించిన సిఎం నారా చంద్రబాబు, ఉన్నత విద్యా ఐటీ శాఖా మంత్రి లోకేష్, కొత్తపేట ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావుకు ?న్యవాదాలు తెలియ చేశారు. కరుటూరు విజయశాంతి ఎంపికపై గ్రామ టిడిపి అధ్యక్షుడు కుదప కృష్ణమూర్తి, సెంట్రల్ డేల్టా ప్రాజెక్ట్ వైస్ ఛైర్మన్ కరుటూరి నరసింహరావు, గ్రామ సర్పంచ్ యమ్.రాజు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బాబ్జి ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి- అమలాపురం రూరల్

సభలో పాల్గొన్న నాయకులు, పెద్దలు

సేవా మూర్తి, అడ్వకేట్, సోషల్ వర్కర్ పచ్చిమాల బాబ్జి ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రముఖులు అన్నారు. పచ్చిమాల బాబ్జి పుణ్యానుమోద పథగామీ కార్యక్రమం శనివారం వన్నెచింతలపూడి అంబేద్కర్ నగర్ నందు బౌద్ధ సంప్రదాయం ప్రకారం నిర్వహించారు. గత నెల 17న ఆయన మరణించిన విషయం తెలిసిందే. ముందుగా బాబ్జి సతీమణి చంద్రకాంతం తన భర్త బాబ్జి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూజా కార్యక్రమాన్ని ఉపాసక శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా అమలాపురం వారి ఆధ్వర్యంలో పెనుమల సుధీర్ అధ్యక్షతన సభను నిర్వహించారు. బుద్దిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా సభ్యులు మాట్లాడుతూ బాబ్జి ప్రతిష్టతను ప్రజలకు వివరించారు. బాబ్జి మరణం తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందని అన్నారు ముందుగా సభా ప్రాంగణంలో ప్రముఖులు పెద్దలు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, అభిమానులు బాబ్జి జీవిత చరిత్ర ఉద్యమ పోరాటాలను ఆడియో రూపంలో ప్రదర్శించారు. రచయిత మాగాపు ఈశ్వరరావు, శరత్‌లు బాబ్జి కోసం ప్రత్యేక పుస్తక సంచికలు బిఎస్ ఐ వారి చేతుల మీదుగా ఆవిష్కరించి ప్రజలకు అందించారు. మానవ హక్కుల సంఘం అమలాపురం వారు బాబ్జి జీవిత చరిత్ర ఘట్టాలను కరపత్రం ద్వారా ప్రజలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కుమారులు వీర ప్రతాప్, అంబేద్కర్ మనవడు లెనిన్ బాబ్జి, మేనల్లుడు పరమట భీమ మహేష్, నాయకులు మాజీ ఐఎఎస్ పిఎస్ఎన్.మూర్తి, జంగా బాబురావు, పరమట శ్యామ్ కుమార్, రఘుబాబు, కరెం వెంకటేశ్వరావు, భీమారావ్, సురేష్ బాబు, తిరుపతిరావు, ఉమా మహేశ్వరావు, దళిత, సిపిఎం నేతలు, బీఎస్పీ పార్టీ నేతలు, రాజకీయ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జడ్‌పిటిసి మాజీ సభ్యురాలు అన్నపూర్ణకు పరామర్శ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గోవిందరాజులు చిత్రపటం వద్ద నాయకుల నివాళి

పితృ వినియోగంతో బాధపడుతున్న అయినవిల్లి జడ్‌పిటిసి మాజీ సభ్యురాలు గంగుమళ్ల కాశీ అన్నపూర్ణను సన్నవిల్లిలో శనివారం పలువురు పరామర్శించారు. గోవిందరాజులు చిత్రపటానికి విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, మాలమహానాడు నాయకులు గిడ్ల వెంకటేశ్వరరావు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని ఆ కుటుంబానికి తెలిపారు. పరామర్శించిన వారిలో కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసి రావు, గెల్లా వెంకటేష్, మాదే విజయ్ కుమార్, గెడ్డం విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

అమరవీరుల సంస్మరణ సభ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో ఖండవిల్లి ఏలీయా అధ్యక్షతన శనివారం అమర వీరుల సంస్మరణ సభ నిర్వహించారు. కార్యక్రమానిక ముఖ్య అతిథిగా విచ్చేసిన నూటికుర్తి సత్యనారాయణ మాట్లాడుతూ జాతి మనుగడ కోసం జరిగిన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాన్ని జాతి ఎప్పటికి మరువవద్దన్నారు. ఈ కార్యక్రమం లో ఉండ్రాజవరపు కృష్ణమూర్తి, బొమ్మి రామకష్ణ,జీవానందం, పెదపూడి రుక్మిణిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

విల్ డీడ్ దస్తావేజులు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రావులపాలెం మండలం, రావులపాలెం గ్రామానికి చెందిన కమ్మ వీర వెంకటరావు గారి కుమారుడు బి.వి.వి.సత్యప్రసాద్ అను నేను ది. 20-01-2025న నా పేరున గల **01/బికె-3/2013** నంబరు గల ఒరిజినల్ విల్ డీడ్ దస్తావేజును మా ఇంటి నుండి రావులపాలెం సెంటరుకు జిరాక్స్ తీయించుటకు వెళ్లుచున్న సమయంలో మార్గ మధ్యలో ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది అడ్రసుకు తెలియపరచగలరు.

కమ్మ బి వి వి సత్య ప్రసాద్
రావులపాలెం, ఫోన్ : 98660 28159

ప్రకటన

నా క్లయింటు లంక శివకరుణ, తండ్రి : వీరభద్రరావు వారి సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తికి సంబంధించిన యాజమాన్యపు బదిలీలు ద.నెం.లు 381/2025, 608/1990, 741/1990, 10861/2024 అన్‌రిజిస్టర్డ్ (నమోదు కాబడని) వీలునామాలు 18-8-2016 కొటికలపూడి పెరుమాళ్ళస్వామి, కొటికలపూడి కళావతి వ్రాసి యాజమాన్యపు బదిలీలు జరిపియున్నారు. ఇంటిపన్ను మరియు విద్యుత్ సర్వీసులు లంక శివకరుణ పైరుపై మ్యూటేషన్ జరిగినది. **షెడ్యూలు ఆస్తి వివరాలు :** కాకినాడ జిల్లా, పెద్దాపురం మండలం, సామర్లకోట సబ్ డి. చదలాడ గ్రామపంచాయతీ రి.స. నెం. 89/4లో 70.54 చ॥గ॥ గల ఇల్లు హద్దులు :
తూర్పు : రోడ్డు, పడమర : ఒబిలిశెట్టి దత్తుడు, దక్షిణం : రెడ్డెం రమణమ్మ, ఉత్తరం : ఒబిలిశెట్టి సత్యనారాయణ ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కాకినాడ నందు లోను (రుణం) పొందుచున్నారు. కావున సదరు ఆస్తిపై ఎవరికైననూ ఏ విధమైన అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన తేదీ మొదలు (7) ఏడు దినములలోగా ఈ దిగువ తెలిపిన మా అడ్రస్‌కి తగిన ఆధారాలతో లిఖిత పూర్వకంగా తెలియజేయ గలరు. లేనియెడల ఎవరికి ఏ విధమైన అభ్యంతరాలు లేవని భావించి లోను పొందుట జరుగును. గడువు తర్వాత వచ్చు ఏ విధమైన క్లయిమ్‌లు, అభ్యంతరాలు మా క్లయింట్ లేదా రుణదాతను గానీ ఏ విధమైన స్థిరపరచ జాలవని యావన్మందికి తెలియజేయు చున్నాను.

ఇట్లు
కె.సర్వేశ్వరరావు,
కె.అలేఖ్య,
న్యాయవాదులు,
డోర్‌నెం. 14-482, భగత్‌సింగ్ నగర్,
యన్‌టిఆర్ బస్టాప్ ప్రక్కన, యనమలకుదురు.
విజయవాడ. ఫోన్: 95818 73334

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT & SESSIONS JUDGE AT: VISAKHAPATNAM
A.O.P. 471/2013

Between:
M/s. Sri Durga Estates,
Rep. by its Managing Partner
Sri Ketharaju Purnachandra Rao
...Petitioner
And:
Setti Mangi Reddy & 7 others
...Respondents

NOTICE

To,
Proposed Respondents No.7 & 8:
R-7 :Smt. Dwarampudi Surya Kumari,
W/o. late Suryanarayana Reddy,
aged about 33 years, R/at D.No.6-57,
Anaparthi Village, East Godavari District.
R-8: Sri Dwarampudi Prasad,
S/o. late Suryanarayana Reddy,
aged about 18 years, R/at D.No.6-57,
Anaparthi Village, East Godavari District.

Take notice that the above named petitioner filed the above case against you for adding legal heirs of deceased 5th respondent Dwarampudi Suryanarayana Reddy. Number of times the Hon'ble Court ordered notices to the Respondents No.7 & 8 through Court and by registered post, in all the times notices were returned unserved. Therefore, you are hereby summoned to appear in the above named Court and in the above numbered case on **20-03-2025** at **10:30 A.M** before the Hon'ble Court, either in person or through a pleader duly instructed and participate in the case proceedings, as other in your absence the matter will proceed with further.

A.A. SWAMY, Smt. A. JYOTHI
B. RAJYA LAKSHMI & A.N.SWETHA
Advocates
Visakhapatnam, Cell: 98481 68101.

IN THE HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM
C.C.66/2024

Between:
Mrs. Thokala Priyadarshini
... Complainant
And:
Niva Bupa Health Insurance Company, Visakhapatnam and 6 others ... Opposite Parties
To,
Opposite Party No.7
Mr. Vanapalli Anil Kumar,
S/o.Vanapalli Rama Krishna,
3-31, Pydikonda Village,
Thondangi Mandal,
East Godavari District.

Whereas the above complainant has filed the above complaint against you and others for the reliefs mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently the receipt of notices in the above proceedings. Hence, the Honourable Consumer commission was pleased to direct substitute service of notices to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the HONOURABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II AT VISAKHAPATNAM on **17-03-2025 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.
(By order of the Hon'ble Court)

P.BOOTH TUCKER
Advocate, Visakhapatnam
Cell : 98661 27770